# ట్రైబల్ మ్యూజియం పోస్టర్ ఆవిష్కరించిన సీఎం



**భద్రాచలం, మార్చి 26, ప్రజాజ్యోతి :** భద్రాచలం ట్రైబల్ మ్యూజియం పోస్టర్ ను హైదరాబాద్ లోని తన కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం లాంఛనంగా ఆవిష్కరించారు. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు తార తరాలకు వ్యాపించడానికి ఐటీడీఏలో గిరిజన తెగకు సంబంధించిన ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మారుమూల గ్రామాల్లో నివసించే గిరిజనుల జీవన విధానాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, కట్టుబాట్లు, వెషభాషలు హస్తకళలను పాతకాలపు వస్తువులను వ్యవసాయ పద్ధతులను ప్రత్యేకంగా ప్రదర్శించేందుకు ఈ మ్యూజియం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 27 | మార్చి | 2025 ♦ పేజీలు : 5





# భద్రాద్రిలో కుప్పకూలిన ఆరంతస్థుల భవనం

2 లో..

♦ భద్రాచలం, ప్రజాజ్యోతి

పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో ఓ ఆరంతస్థుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ప్రశాంతంగా ఉన్న భద్రాచలంలో అధికారుల తప్పిదంతో శిథిలాల కింద ఎంతమంది మృత్యుఘోషకు గురయ్యారో తెలియని పరిస్థితి. భద్రాచలం పట్టణం 1/70 చట్టం పరిధిలో ఉన్నప్పటికీ అధికారులు పెద్ద పెద్ద భవంతుల నిర్మాణానికి అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుపుకోవడంతో ఇలాంటి తప్పిదాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆరంతస్థుల భవనం నాణ్యతా లోపంతో నిర్మించడంతో పాటు ఈ భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకపోయినా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో ఇంతటి ప్రమాదానికి కారణమయ్యారని పలువురు మండిపడుతున్నారు.

- శిథిలాల కింద మృతులెందరో...?
- కుటుంబాల్లో మిన్నంటిన రోధనలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు



# ప్రజాజ్యోతి ఎఫెక్ట్...



## దేవుడిపై భక్తుడు కరుణించే..!

## రాములోరి గుడి శుద్ధి.!




2 లో...



# అడిగే వారేరి...?

- ఏజెన్సీలో మిధ్యగా మారుతున్న విద్య
- పంతులు సక్కంగా వత్తలేరు
- పెద్దసారుల పట్టింపు లేదు..
- బడి పిల్లలకు కారం మెతుకులే..
- పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకమే

**లక్ష్మీదేవి పల్లి మార్చి 26, ప్రజాజ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని పాలన ప్రభుత్వాలు విశ్వ ప్రయత్నం చేస్తున్నప్పటికీ కొందరు ఉపాధ్యాయుల నిర్లక్ష్యం మూలంగా అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో విఫలమవుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల పనితీరు చూస్తే నివ్వెర పోక తప్పదు. తరగతి గదిలో సరిపడా విద్యార్థులు ఉన్నప్పటికీ సకాలంలో వాళ్లకు విద్యను అందించేందుకు నియమించబడ్డ ఉపాధ్యాయుల నిర్లక్ష్యం మూలంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాల లో విద్య మిధ్యగా మారుతుంది. నాణ్యమైన విద్యాబోధన అందని ద్రాక్షగా మిగులుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి

మిగతా 2 లో...

## ట్రైబల్ మ్యూజియం పోస్టర్ ఆవిష్కరించిన సీఎం



(మొదటి పేజీ తరువాయి...)
ఈ ప్రాంతం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని, గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు మ్యూజియం ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ చూపిన ఐటీడీఏ పీవో రాహుల్ను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం, పినపాక, ఇల్లెందు, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, మట్టా దాగమయి, రాందాస్ నాయక్, ఐటీడీఏ పీవో రాహుల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి ఎఫెక్ట్





**టేకులపల్లి, మార్చి26, ప్రజాజ్యోతి:** మార్చి 24వ తేదీన ప్రజా జ్యోతి కథనంలో ప్రచురితమైనటువంటి దేవుడిపై వివక్ష ఎలా భక్తుడా అనే కథనంపై ఎట్టకేలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సంత వేలంపాట జరిగిన సభలో టేకులపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది నెల రోజులు శుద్ధి చేసేటట్లు, మరొక నెల రోజులు గోలియా తండా గ్రామపంచాయతీ సిబ్బంది శుద్ధి చేసేటట్లు ఇలా నెల నెల ఇరు గ్రామపంచాయతీలు శుద్ధి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇలా అధికారులు స్పందించడం వల్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# భద్రాద్రిలో కుప్పకూలిన ఆరంతస్థుల భవనం





**భద్రాచలం, మార్చి 26 (ప్రజాజ్యోతి):** పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో ఓ ఆరంతస్థుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ప్రశాంతంగా ఉన్న భద్రాచలంలో అధికారుల తప్పిదంతో శిథిలాల కింద ఎంతమంది మృత్యు ఘోషకు గురయ్యారో తెలియని పరిస్థితి. భద్రాచలం పట్టణం 1/70 చట్టం పరిధిలో ఉన్నప్పటికీ అధికారులు పెద్ద పెద్ద భవంతుల నిర్మాణానికి అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుపుకోవడంతో ఇలాంటి తప్పిదాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆరంతస్థుల భవనం నాణ్యతా లోపంతో నిర్మించడంతో పాటు ఈ భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకపోయినా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం తో ఇంతటి ప్రమాదానికి కారణమయ్యారని పలువురు మండిపడుతున్నారు. భద్రాచలం పట్టణంలోని పంచాయతీ కార్యాలయానికి కూత వేటు దూరంలో సలీం టీ స్టాల్ పక్కనే షేక్ మౌలానా అలియాస్ శ్రీపతి అనే వ్యక్తి శ్రీపతినేషనల్ సేవాట్రస్టు పేరుతో ఈ భవన నిర్మాణాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నాడు. ఈ క్రమంలో నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా భవనం ఆసాంతం కుప్పకూలింది. దీంతో నిర్మాణ పనులు చేస్తున్న కూలీలు భవనం శిథిలాల్లో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ, ఫైర్ సిబ్బంది, అధికార యంత్రాంగం హుటాహుటీన అక్కడకు చేరుకుని శిథిలాలను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ భవన నిర్మాణం జరుగుతున్న పనుల్లో ఇద్దరు కూలీలు పడిశాల ఉపేంద్రరావు, చల్లా కామేష్ లు ఉన్నట్లు బహిరంగంగా సమాచారం అందినప్పటికీ తెలియకుండా ఎంతమంది ఈ భవన శిథిలాల్లో కూరుకుపోయారనేది మాత్రం అధికారికంగా వెల్లడికాలేదు. ఇదిలా ఉండగా ఆ ఇద్దరు వ్యక్తుల బాధిత కుటుంబాలు తెలిపిన వివరాల ప్రకారం పడిశాల ఉపేంద్రరావు, చల్లా కామేష్ లు గత రెండు రోజులుగా భవన నిర్మాణ పనులు చేస్తున్నారని, కామేష్ అనే వ్యక్తి ఉపేంద్రరావును పని నిమిత్తం బుధవారం తీసుకువచ్చినట్లు భార్య రమాదేవి రోధిస్తూ తెలిపింది.



### బాధిత కుటుంబాల్లో మిన్నంటిన రోధనలు...

ఆరంతస్థుల భవనం ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో పనులు చేసేందుకు వచ్చిన కూలీల బాధిత కుటుంబాల రోధనలు మిన్నంటాయి. శిథిలాల కింద ఎంతమంది చిక్కుకున్నారనేది తెలియక...అసలు ఉన్నారా... లేదా అనే అయోమయంతో పాటు మా కుటుంబ పెద్దలకు ఏమయ్యిందనే రోధనలు అక్కడి వారిని కలిచి వేస్తున్నాయి. ఇదిలా ఉండగా ఈ భవన శిథిలాల కింద ఇద్దరు ఉన్నట్లు తెలుస్తున్నప్పటికీ అనధికారికంగా ఎంతమంది వలసకూలీలు చిక్కుకున్నారో మాత్రం తెలియరాలేదు.

### ముమ్మరంగా సహాయక చర్యలు...

**–పర్యవేక్షిస్తున్న కలెక్టర్, ఎస్పీ**

భవనం కుప్పకూలిందన్న సమాచారంతో అధికార యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. సంఘటన జరిగిన నిముషాల వ్యవధిలోనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రెస్క్యూ, పోలీసు, ఫైర్, సింగరేణి బృందం భవనం కుప్పకూలిన ప్రదేశంలో ఐటీసీ నుంచి తెప్పించిన భారీ క్రేన్ల సహాయక చర్యలు మధ్యాహ్నం నుంచి చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్రాజు ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదరరావు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావులు దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టే పనిలో నిమగ్నమయ్యారు.





## అడిగే వారేరి...?

(మొదటి పేజీ తరువాయి...)
మండలంలోని పూర్తిగా ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల పనితీరు చూస్తే ఉపాధ్యాయుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా మిగులుతుంది. బడులు విడిచి వారి వారి సొంత పనులకు నిమగ్నం అవుతున్నారు. ఉపాధ్యాయులు లేక విచ్చలవిడిగా విద్యార్థులు దట్టమైన పిచ్చి మొక్కలలో ఆటలాడుతున్నారు. చింత వర్రే ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు గడిచిన మంగళవారం రోజు ప్రజా జ్యోతి పరిశీలనకు వెళ్ళింది. ఆ క్రమంలో పాఠశాలలో ఎవరు ఉపాధ్యాయులు లేరు. హాజరైన విద్యార్థులు తరగతి గదిలో ఉపాధ్యాయుడు లేక విచ్చలవిడిగా ఆడుకుంటున్నారు. పాఠశాలలో నిర్వహించే మధ్యాహ్న భోజనాన్ని సదరు ఉపాధ్యాయులు పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం లేక విద్యార్థులు కారం మేతుకుల తోటే సరిపెట్టుకున్నారు. ఉపాధ్యాయుడు ఎక్కడికి వెళ్లారని విద్యార్థులను ప్రశ్నిస్తే మా బడికి వచ్చే మాస్టారు మైలారం ప్రాంతంలో ఉన్న పాఠశాలలకు వెళ్లారని చెప్పడంతో అక్కడికి చేరుకున్న ప్రజాజ్యోతి సంబంధిత ఉపాధ్యాయుడు మైలారం పాఠశాలకు వచ్చారా లేదా అనే విషయాన్ని సంబంధిత ఉపాధ్యాయులని ఆరా తీయడంతో మైలారం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రాజమౌళి వివరణ ఇస్తూ చింతవర్రే లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు తన వ్యక్తిగత బిల్లుల సమర్పణకు తన అనుమతి తీసుకుని వెళ్లారని చెప్పుకొచ్చారు. అయితే వేసవిలో ఒక్క పూట బడులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 :30 గంటల వరకు నిర్వహించాల్సి ఉంటుంది. విధులు నిర్వహించే సమయంలో ఉపాధ్యాయుడికి అనుమతి ఎలా ఇచ్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు. అనుమతించిన మైలారం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం సదరు ఉపాధ్యాయుడు స్థానంలో వేరొక ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేస్తే మంచిగా ఉండేదని, ఉపాధ్యాయుడు లేక పాఠశాల విద్యార్థులు విచ్చల విడిగా బయట తిరుగుతున్నారని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరిగినా ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. గతంలో ఇదే చింతవర్రె పాఠశాలలో పలు సంఘటనలు చోటుచేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. అయినప్పటికీ ఉపాధ్యాయుడు 10 :30 గంటలకే విధులు నిర్వహించు సమయంలో ఎలా వెళ్లిపోయాడని కాంప్లెక్స్ హెచ్ ఎం ఎలా అనుమతి ఇచ్చారని పలువురు విమర్శిస్తున్నారు. ఇదే మండలంలో తొాక బందాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు లేక పాఠశాల వెల వెల పోయింది. అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడిని ప్రజాజ్యోతి వివరణ కోరితే కాంప్లెక్స్ హెచ్ ఎం అనుమతి తీసుకునే సెలవు పెట్టానని చెప్పుకొచ్చారు. పాఠశాలకు హాజరైన విద్యార్థులకు బోధించేందుకు ఎవరూ లేకపోవడంతో పక్కనే ఉన్న అంగన్ వాడీ కేంద్రంలో చదువుకుంటున్నారు. అయితే కాంప్లెక్స్ హెచ్ ఎం సదరు ఉపాధ్యాయుడికి సెలవు అనుమతి ఇవ్వడం సబబుగానే ఉన్నప్పటికీ పాఠశాల మూత పడకుండా వేరొక ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని తల్లితండ్రులు అభిప్రాయ పడుతున్నారు. ఈ విషయంలో కాంప్లెక్స్ హెచ్ ఎం వివరణ ఇస్తూ మైలారం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో సింగిల్ టీచర్స్ పని చేసే పాఠశాలలు ఉన్నాయని , ఈ కాంప్లెక్స్ పరిధిలో ఒక సిఆర్పి మాత్రమే పని చేస్తున్నారని, తొాక బందాలకు ఉపాధ్యాయుడుని ఏర్పాటు చేయడం కొంచెం కష్టమైందని చెప్పుకొచ్చారు. దీనిని బట్టి చూస్తే ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ బడులలో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుండా ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని , ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేసే పాఠశాలలో వంతులు వారీగా విధులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా లక్ష్మీదేవిపల్లి మండలంలో ఏజెన్సీ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ బడులను పర్యవేక్షించాల్సిన బాధ్యత విద్యాశాఖ ఉన్నతాధికారులపై ఉందని, దృష్టి సారించాలని విద్యార్థుల తల్లితండ్రులు వేడుకుంటున్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ జలాలను 2 జిల్లాలకు అందించాలి

**ఇల్లందు, మార్చి 26, ప్రజాజ్యోతి:** సీతారామ ప్రాజెక్ట్ జలాలను భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు అందించాలని సిపిఐ యంఎల్ (న్యూడెమోక్రసి) రాష్ట్ర నాయకుడు అవునూరి మధు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోళ్ళపాడు చెరువును రిజర్వాయర్ గా మార్చాలని, బయ్యారం చెరువును మినీ రిజర్వాయర్ గా మార్చాలని కోరారు. 2016లో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ టేకులపల్లి మండలంలోని రోళ్లపాడు చెరువును రిజర్వాయర్ కోసం శంకుస్థాపన చేశారన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా టేకులపల్లి, గుండాల, ఆళ్ళపల్లి మండలాలు, బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మార్చి గార్ల, బయ్యారం, డోర్నకల్ లకు సాగునీరు అందించేందుకు మొదట డిజైన్ రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. రోళ్ళపాడు రిజర్వాయర్ పూర్తి అయితే గంగారం, పాఖాల కొత్తగూడ తదితర ఏజెన్సీ మండలాలకు సాగునూరు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణ క్రమంలో మొదటి డిజైన్ చేయబడిన 26 మండలాలలో 16 ఏజెన్సీ మండలాలు ఉన్నాయని, ప్రస్తుతం మారిన రిడిజైన్ మూలంగా 674327 ఎకరాలకు సాగునీరు అందుతుందని, ఇందులో 460000 ఎకరాలు ఖమ్మం జిల్లా పరిధిలో నివేనని తెలిపారు. ఇందులో మూడు లక్షల ఎకరాలు నాగార్జునసాగర్ పాత



ఆయకట్టకు సాగునీరు పంపిస్తున్నారని, భద్రాద్రి జిల్లాకు 2 లక్షల ఎకరాలకు మీరు ఇచ్చే విధంగా ప్లాన్ మార్చేసారని ఆరోపించారు. టేకులపల్లి మండలం రోల్లపాడు చెరువును రిజర్వారీగా పాతిపదికన పూర్తి చేయాలని, సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాచలం, పినపాక, కొత్తగూడెం, ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, ములుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని అన్ని ఏజెన్సీ మండలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా తక్షణమే పూర్తి చేయా లని, పాత డిజైన్లు మార్చి కొత్త డిజైన్ వల్ల భద్రాద్రి కొత్తగూడెం మహబూబాద్ జిల్లా లకు తీవ్ర నష్టం జరిగిందని, వెంటనే కొత్త డిజైన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశా రు. ఈ సమావేశంలో నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, హర్జ్య, పొడుగు నరసింహారావు, కల్తీ వెంకటేశ్వర్లు, యండి. రాసుద్దీన్, కొక్కు సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు, సువర్ణపాక నాగేశ్వరరావు, సంతు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల మృతి బాధాకరం



**ఇల్లందు, మార్చి 26, ప్రజాజ్యోతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పగడాల ప్రవీణ్ మృతి చాలా బాధకరమని జెసిఏఎస్ యం మినిస్ట్రీస్ బైరాకా ప్రార్థన మందిరం ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ తాళ్లూరి రత్న ప్రభు పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పగడాల ప్రవీణ్ యాక్సిడెంట్ లో గాయాలు చూస్తే యాక్సిడెంట్ జరగలేదని, కావాలని కొందరు వారిని హతమార్చినట్లుగా కనిపిస్తుందని ఆరోపించారు. పగడాల ప్రవీణ్ ది అనుమానాస్పద మృతిగా ఉండటంతో రెండు తెలుగు రాష్ట్రాలలోని క్రైస్తవులందరూ భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవం గూర్చి పోరాడుతున్న ప్రవీణ్ ను దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించాలన్నారు. దేశంలో క్రైస్తవ మందిరాలను కూల్చడం, బైబిల్ ను తగలబెట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని, ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలందరూ భిన్నత్వంలో ఏకత్వంగా అన్ని మతాలు కలిసి సహజీవనం చేయాలని కోరారు. ప్రవీణ్ పోస్టుమార్టం రిపోర్ట్ ద్వారా ముమ్మాటికి హత్య అని నిర్ధారణ అయితే రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవ సంఘాలు ధర్నాలు, రాస్తారోకోలు చేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పాస్టర్లు సకినాల డేవిడ్ రాజ్, బి. జాన్ రాజ్, శాంతయ్య, యోబు, కల్తీ యోహాను, ఎం. అశోక్, యాదగిరి, వి. జాన్సన్, ఎస్. ఆనంద్ కుమార్, ఎం. సభస్టీన్ తదితరులు పాల్గొన్నారు.

# పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిననాయకులు కోరం



**టేకులపల్లి,మార్చి 26,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని సంపత్ నగర్ గ్రామం నందు సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ప్రారంభించారు. అనంతరం మోట్లగూడెం గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, సర్దార్, రవి, మూతి కృష్ణ, జాన్ రెడ్డి, నవీన్, సూర్యనారాయణ, నాగేశ్వరావు, మాలోత్ బాలు, కిషోర్, శివాజీ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఏరియాలో పర్యటించిన చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్



**ఇల్లందు, మార్చి 26, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ .హెచ్. రామాంజనేయులు, డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ ఎ. రాజులు సందర్శించారు. ఇల్లందు ఏరియాలోని 39 మెగా వాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ నందు వార్షిక తనిఖిలో భాగంగా రావడం జరిగింది. సోలార్ పవర్ ప్లాంట్ లో పాటిస్తున్న భద్రత నియమాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డ్స్, ఫైల్స్ తనిఖి చేశారు. ఇన్ వర్టర్ రూమ్, బ్యాటరి రూమ్, స్వేచింగ్ యాడ్ ఇతర ప్రదేశాలను తనిఖీ చేసి సోలార్ సిబ్బందికి తగు సలహాలు, సూచనలు చేశారు. ఎల్లప్పుడూ విధిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ పనిలో ప్రమాదాలు జరగకుండా అప్రమత్తతతో ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిజియం (యస్టిపిసి) యస్.శ్రీనివాస్, (యస్.ఇ) సోలార్ ఎనర్జీ కేశవ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (ఏరియా వర్క్ షాప్) యం. నాగరాజు నాయక్, డివైఎస్ఈ (ఈ అండ్ యం) వీరా నాయక్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ పై సైడ్ వాల్ నిర్మించరా సారు...

- ప్రమాదం పొంచి ఉన్న సైడ్ డ్రైనేజ్
- త్వరిత గతిన డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలి




**పాల్వంచ,మార్చి 26, ప్రజా జ్యోతి :** మండలంలోని పాండురంగాపురం తండా గ్రామపంచాయతీలో మూల మలుపు ఉన్నటువంటి సైడ్ డ్రైనేజ్ వాహనదారులకు, గ్రామ ప్రజలకు ప్రమాదం పొంచి ఉన్నదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పదవుల్లో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధులు సైడ్ అయినాయిస్ నిధులతో సైడ్ వాళ్ళు పూర్తి నిర్మాణం పనులు చేయలేకపోయారని గ్రామస్తులు అన్నారు. ఇల్లందరు పాడు తండా గ్రామపంచాయతీకి వెళ్లే ప్రధాన మూలమలుపు దగ్గర ఇంత దారుణంగా ఉంటే అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోకపోవడం వెనుక కారణాలు ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఎలక్షన్ల టైంలో ప్రతి రాజకీయ నాయకులు గ్రామాల్లో ఉన్నటువంటి ఓటర్ మహాశయులందరికీ ఎటువంటి ఇబ్బంది కలగనీయకుండా చూసుకుంటామని ఆరోజు పలికినటువంటి ప్రలోభాల మాటలు అవన్నీ ఎటుపోయాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అర్థం చేసుకొని సైడ్ డ్రైనేజీ కి సైడ్ వాల్ కట్టి ప్రజలు ప్రమాద బారిన పడకుండా చూడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ లో వైద్య శిబిరం



**టేకులపల్లి,మార్చి 26, ప్రజాజ్యోతి :** టేకులపల్లి కెంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ లో మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ అధ్యర్యంలో బుధవారం వైద్య బృందంచే వైద్య శిబిరం నిర్వహించి పిల్లలకు చికిత్స అందించారు. అనంతరం పిల్లలకు ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వచ్చేవ్యాధులు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారం పై క్షయ,కుష్టు వంటి అంటూ వ్యాధులపై చర్మవ్యాధులపై అవగాహన కల్పించారు. పరీక్షల సమయంలో ఒత్తిడి ఆందోళనలకు దూరంగా ప్రశాంతంగా ఉండాలని, ఎక్కువ మంచినీరు తీసుకోవాలని, ఎక్కువ శక్తినిచ్చేఆహార పదార్థాలైన ప్రోటీన్లు కలిగిన గుడ్డు, పప్పులు, పెరుగు, పాల ఉత్పత్తులు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఆరోగ్యకరమని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవీందర్, ఆరోగ్య విస్త రణ అధికారి దేవా, స్టాఫ్ నర్స్ రేష్మ, ఏఎన్ఎం సులోచన, చంద్రకళ, మజ హరి, సుజాత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను 21 ప్రాంతంలో ఏర్పాటు చేయాలి



**ఇల్లెందు, మార్చి 26, ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఇల్లందు పట్టణానికి అతి సమీపంలో ఉన్న 21 ఏరియాలో ఏర్పాటు చేయాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు కోరారు. బుధవారం టిఎన్ఎస్ఎఫ్ బృందం ఇల్లందు డిప్యూటీ తహాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పాఖాల రోడ్డు 21 పిట్ ఏరియాలోని సింగరేణి స్థలంలో ఏర్పాటు చేయాలన్నారు. విద్యా ర్థులు ప్రశాంత వాతావరణంలో వారి చదువు సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ సీనియర్ నాయకులు మట్టల రత్నాకర్, గుగులోత్ రాందాస్, ముక్కు శ్రీవేద్, వాసం వినీత్, దేవరకొండ నవీన్, టీడీపీ సీనియర్ నాయకులు శ్యామ్ తీవారి తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశవాణిలో బొమ్మనపల్లి విద్యార్థుల గళం



**టేకులపల్లి, మార్చి 26,ప్రజాజ్యోతి :** బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, ఎం.జ్యోతిరాణి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కదంబ కార్యక్రమంలో విద్యార్థులు ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రంలో తమ ప్రతిభ ను ప్రదర్శించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాటలు, గేయాలు, సామెతలు, కథలు, ఇంగ్లీష్ రైమ్స్, పొడుపు కథలు, నాటికల ప్రదర్శన ద్వారా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. బొమ్మనపల్లి చరిత్రలోనే తొలిసారిగా విద్యార్థులు ఈ అత్యుత్తమ ప్రతిభను ఆకాశవాణిలో ద్వారా చాటి చెప్పారు. ఐదో తరగతి విద్యార్థిని డి. ఊహ అద్భుతంగా యాంకరింగ్ చేసింది. ఈ కదంబ కార్యక్రమంలో 23 మంది విద్యార్థులు పాల్గొని తమ గళాన్ని ఆకాశవాణి ద్వారా వినిపించారు. హెచ్ ఎం, ఎం.జ్యోతిరాణి కూడా భద్రాద్రి జిల్లాలో బాలమేళా పై ఆకాశవాణి లో సమీక్ష ప్రసంగం ఇచ్చారు.

# ఉపాధ్యాయులా, కూలీలా.?

- వంట పాత్రలు మోసిన ఉపాధ్యాయులు విద్యార్థులు

**టేకులపల్లి, మార్చి 26, ప్రజాజ్యోతి :** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు వంట పాత్రలు మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కూలీలతో చేయించాల్సిన పనులు విద్యాశాఖ నిర్లక్ష్యం వల్ల ఉపాధ్యాయులు , విద్యార్థులు వంట పాత్రలు మోయాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ , మండల పరిషత్ ,జిల్లా పరిషత్, గిరిజన పాఠశాలలకు మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వ నుంచి వచ్చిన వంట పాత్రలను పంపిణీ చేసింది. ఇందులో భాగంగానే బుధవారం టేకులపల్లి మండలానికి వంట పాత్రలు వచ్చాయి. అయితే టేకులపల్లి మం డలంలోని మొత్తం 68 పాఠశాలలకు వంట పాత్రలు మంజూరు కాగా మండల విద్యాశాఖ అధికారి అజ్మీర జగన్ ఆధ్వర్యంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులకు వంట పాత్రలను అప్పగిం చారు. వంట పాత్రలను ప్రత్యేక వాహనాల్లో పాఠశాలలకు పంపించడం కానీ , మధ్యాహ్నం భోజన వర్కర్లను పిలిపించి వారికి అప్పగించడం కానీ చేస్తే బాగుండేది



అని చూసిన పలువురు ఆరోపించారు. ఉపాధ్యాయులే కూలీలుగా మారి వంట పాత్రలను మోసుకెళ్లి ద్విచక్ర వాహనాలపై , ఆటోలలో పెట్టుకొని వారి వారి పాఠశాలలకు తీసుకెళ్లారు. కొందరు ఉపాధ్యాయులు విద్యార్థులను సైతం తెచ్చుకుని వారి చేత కూడా వంట పాత్రలను మోహించారు .వంట పాత్రలతో పాటుగా ప్లేట్లు గ్లాసులు కూడా ఇస్తే బాగుండేదని పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా స్కూలు నడుస్తున్న సమయంలో ఉపాధ్యాయులను పిలవడం వారికి వంటపాత్రలు అప్పగించడం సరైనది కాదని యుటిఎఫ్ జిల్లా నాయకుడు కిషోర్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.ఇదే సమయంలో పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు నడుస్తూ





ఉండగా ఈ పంపిణీ కార్యక్రమం ఎలా చేస్తారని పలువురులో ప్రశ్నలు ఉత్తమవుతున్నాయి. మంచి చేస్తే అందరికీ మంచిదే కానీ , పబ్లిక్ పరీక్షలు నడుస్తుండగా ఇలా పంపిణీ కార్యక్రమాలు పెట్టడం సరికాదని పలువురు అంటున్నారు.

## రిటైర్డ్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో నవమికి మజ్జిగ పంపిణీ




**భద్రాచలం టౌన్, మార్చి 26, ప్రజా జ్యోతి :** భద్రాచలంలో జరిగే శ్రీ సీతా రామచంద్రస్వామివారి నవమి మహోత్సవం రోజున కల్యాణానికి భద్రాచలం వచ్చే భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు, పానకము, వడపప్పు అల్ పెన్షనర్ రిటైర్డ్ పర్సన్ కార్యాలయం నందు అందజేస్తామని అధ్యక్షులు బందు వేంకటేశ్వర రావు తెలిపారు.దూర ప్రాంతం నుండి వచ్చే భక్తులకు సేద తీర్చుకునేందుకు వసతులు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ గౌరవాధ్యక్షులు వై మంగయ్య ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, ఎస్ రాజబాబు, టి శివప్రసాద్ ,మాదిరెడ్డి రామ్మోహనరావు ,ఐ వి సత్యనారాయణ, వీరభద్రరావు, నాలం సత్యనారాయణ, టి. నాగేశ్వరరావు ,ఎం కిషన్ రావు, నారాయణ రావు, పంపన సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటుంది

- భీమా చెక్కు అందించిన రావులపల్లి



**భద్రాచలం, మార్చి 26, ప్రజాజ్యోతి :** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటుందని బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలో శాంతినగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త తొండవరపు అర్జున్ మృతిచెందగా తెలంగాణ భవన్ బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయానికి విషయం తెలపడంతో బాధిత కుటుంబానికి కేంద్ర కార్యాలయం నుంచి రూ. 2 లక్షలు మంజూరు కావడంతో ఆ భీమా చెక్కును రావులపల్లి కుటుంబసభ్యులు జానుకు అందజేశారు. ఈ సందర్భంగా రావులపల్లి మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ ఏ ఇబ్బంది వచ్చినా అండగా ఉంటుందని, కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని తెలిపారు. భీమా చెక్కు మంజూరు కోసం కృషిచేసిన ఎమ్మెల్సీ తాతా మధుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల నాయకులు రామకృష్ణ, బీసీ సెల్ గౌరవ అధ్యక్షుడు గోసుల వెంకట శ్రీనివాస్, రేగుల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను తక్షణమే కూల్చివేయాలి

- ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్

**భద్రాచలం టౌన్, మార్చి 26, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను తక్షణమే కూల్చివేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలపై అధికారులకు అనేక సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోగ అధికారులు లంచాలకు అలవాటు పడి, చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు అని మండి పడ్డారు. బుధవారం భద్రాచలం పట్టణంలోని 6 అంతస్తుల భవనం కూలిన ఘటనకు సంబంధించి సహకరించిన, బాధ్యులైన అధికారులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జేఏసీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు పూనెం కృష్ణ దొర, పాయం రవివర్మ, ముర్ల రమేష్ రెడ్డి, పూనెం వీరభద్రం, పూనెం నాగేశ్వరరావు,కొండ్రు సుధారాణి, చిచ్చడి సత్యనారాయణమూర్తి, కోర్స చిట్టిబాబు దొర,సోంది రవికుమార్, నాయకులు పాల్గొన్నారు.

## పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతి ఎంతో బాధాకరం



**భద్రాచలం టౌన్, మార్చి 26, ప్రజాజ్యోతి :** పాస్టర్ పగడాల ప్రదీప్ కుమార్ మూర్తి ఎంతో బాధాకరం అని, ప్రవీణ్ కుమార్ మృతి పట్ల సమగ్ర విచారం జరిపించాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ అన్నారు. భద్రాచలం పట్టణ కేంద్రంలోని బీఎస్పీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన అత్యవసర జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అయన మాట్లాడుతూ ప్రముఖ క్రైస్తవ మత బోధకులు పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ రాజమండ్రి కొవ్వూరు పరిసర ప్రాంతంలో అనుమానస్పదంగా మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆయనకు బీఎస్పీ పార్టీ తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని అన్నారు. వారి కుటుంబానికి ఈ సమస్య నుంచి తిరిగి శక్తి పుంజుకునేందుకు ప్రకృతి వారికి శక్తిని ఇవ్వాలని కోరుకున్నారు ప్రవీణ్ కుమార్ మృతి పట్ల ప్రజల్లో ఎన్నో అనుమానాలు ఉన్నాయని తక్షణమే ఆ అనుమానాలను నివృత్తి చేసే దానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజల్లో ప్రవీణ్ కుమార్ మృతి పట్ల ఇన్ని అనుమానాలు రేకెత్తడానికి గల కారణం ప్రభుత్వాలు ఇటీవల కాలంలో మత సామరస్యం పట్ల ప్రవర్తిస్తున్నటువంటి వ్యతిరేక పద్ధతులేనని విమర్శించారు . భారత రాజ్యాంగం అమలు జరిపినప్పుడే ఎస్సీ, ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలకు హక్కులు రక్షణ సాధ్యపడుతుందని ఆయన తెలిపారు. అంతటి గొప్ప భారత రాజ్యాంగాన్ని రక్షించాలని బహుజన సమాజ్ పార్టీ ఉద్యమిస్తుందని అందుకోసం ఆ హక్కులను పొందుతున్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మతమైనారిటీలైన బహుజనులు బహుజన్ సమాజ్ పార్టీని ఆదరించాలని బలపరచాలని తద్వారా బహుజన రాజ్యాన్ని స్థాపించాలని సామాజిక న్యాయాన్ని నెలకొల్పాలని పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కేసుపాక కృష్ణ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్, పార్టీ జిల్లా కోశాధికారి పీక మల్లికార్జున్, పార్టీ భద్రాచల నియోజకవర్గ ఇన్చార్జ్ గుర్రాల దుర్గాభవాని, పార్టీ పాల్వంచ మండల అధ్యక్షులు కోల్లపూడి ప్రవీణ్, పార్టీ బూర్గంపాడు మండల సీనియర్ నాయకులు సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి భవితకు సోపానం ఎస్ ఇన్స్టిట్యూట్ అందిస్తుంది ఆహ్వానం

**భద్రాచలం టౌన్, మార్చి 26, ప్రజాజ్యోతి :** పోటీ పరీక్షలు ఏవైనా కానీ విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టడంలో ఎస్ ఇన్స్టిట్యూట్ ముందు వరుసలో ఉంది.. భద్రాచలం పట్టణంలోని ఎస్ ఇన్స్టిట్యూట్ ఎందరో విద్యార్థుల ఉన్నతకి దోహ ద పడింది. నవోదయ ఆర్ఎంఎస్, ఐఐటి బేసిక్స్ సైనిక్ స్కూల్ ఇలా ఏ పోటీ పరీక్ష అయినా కానీ ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు మెరికల్లాంటి ప్రతిభతో ముందుకు దూసుకుపోతున్నారు. భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో ఉన్న ఈ ఎస్ ఇన్స్టిట్యూట్ లో బెస్ట్ ఫ్యాకల్టీ భావిభారత పౌరులను తీర్చిదిద్దేందు కు శక్తి వంచన లేకుండా శ్రమిస్తున్నారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సామర్థ్యాలను ముందుగా గుర్తిస్తున్న యాజమాన్యం అందుకు తగ్గ రీతిలోనే వారికి బోధన చేస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ ఇప్పటికే ఎందరో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సోపానం వేశారు. మంగళవారం వెలువడి నవోదయ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ లో సీట్ సాధించటంతో పాటు, 2021 నుండి 2024 వరకు వరుసగా నవోదయ, సైనిక్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో యస్ ఇనిస్టూట్ వరుసగా సీట్లు సాధించుకుంటూ వస్తుంది.

## ఆశ్రమం పాఠశాల డిప్యూటీ వార్డెన్ అరెస్టు రిమాండ్

**టేకులపల్లి, మార్చి 26,ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండలం పరిధిలోని గంగారం ఆశ్రమం పాఠశాల డిప్యూటీ వార్డెన్ మాలోత్ ప్రతాప్ సింగ్ అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు బోడు ఎస్సై పి. శ్రీకాంత్ తెలిపారు. 9వ తరగతి విద్యార్థినిపై అసభ్యంగా ప్రవర్తించిన కేసులో తల్లిదండ్రులు దేహ శుద్ధి చేసి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలోనే తన స్వగ్రామం ఉసిరికాయపల్లి లో తలదాచుకున్న ప్రతాప్ సింగ్ ను బుధవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి, అనంతరం రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారు.

## అనారోగ్యంతో ఎంఎస్ కె మోహన్ మృతి

**భద్రాచలం టౌన్,మార్చి 26, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కప్ ఫౌండర్, పూర్వ ఆంధ్రా బ్యాంకు క్యాషియర్, సీని యర్ క్రికెట్ క్రీడాకారులు ఎంఎస్ కే మోహన్(50) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయన మృతిపట్ల నెహ్రూ కప్ క్రికెట్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సంతాపం ప్రకటించి, సానుభూతి తెలిపారు. మోహన్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంతో మంది క్రికెట్ క్రీడా కారులను తీర్చిద్దిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలి : కొత్వాల

**పాల్వంచ, మార్చి 26,ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కొత్వాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా,సన్న ధాన్యం కొనుగోలుపై క్వింటాలుకు 500



రూపాయల బోనస్ వంటి అనేక పథకాలు చేపడుతున్నదని, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి ప్రచారం గావించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు తమ సత్తా చాటాలని, బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని సూచించారు. ఇటీవల బి ఆర్ స్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై గోబెల్స్ ప్రచారాలతో ఆరోపణలు చేస్తున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు వారి అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని కోరారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి,రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానిదే అని అన్నారు. తెలంగాణాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బి ఆర్ ఎస్ వారికీ లేదని, ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కోఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు సవర్కి ఆచార్యులు, కాల్వ భాస్కర్ రావు, దేవీలాల్, మిరియాల కమలా కర్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, కొమ్రరాజు విజయ్, డిష్ నాగేశ్వరరా వు, సామా వెంకట రెడ్డి, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, దారా చిరంజీవి, మస్నా శ్రీనివాస్, బాషా, డప్పు రాము, సందు ప్రభాకర్, ధర్మసోత్ ఉపేందర్, మధు, షఫి, గణేష్, కొత్తపల్లి రవి, ఉండేటి శాంతివర్ధన్ పాల్గొన్నారు.

# జెకె 5 ఓసి జీవిత కాలాన్ని పెంచాలి

- ఎమ్మెల్యే కోరం కనకయ్య







**ఇల్లందు, మార్చి 26, ప్రజాజ్యోతి :** ఇల్లందు ఏరియా జెకె 5 ఓసి జీవిత కాలాన్ని పెంచి, పూసపల్లి ఓసిని త్వరితగతిన ప్రారంభించాలని కోరుతూ బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నేతృత్వంలో ఐఎన్టియుసి నేతలు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సింగరేణి సి అండ్ ఎండి బలరాం లను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇల్లందు నుండి ఒక్క కార్మికుడిని కూడా ఇతర ఏరియాలకు బదిలీ చేయొద్దని ఎమ్మెల్యే, ఐఎన్టియుసి బృందం కోరారు. వారు సానుకూలంగా స్పందించి కార్మికులను బదిలీ చేయమని, జెకె 5 ఓసిలో మిగిలి ఉన్న బొగ్గు నిక్షేపాలను రక్షణతో తీసేలా చూస్తామని, పూసపల్లి ఓసిని సైతం మే, జూన్ నెలలో ప్రారంభిస్తామని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, సెంట్రల్ జనరల్ సెక్రెటరీ గోచికొండ సత్యనారాయణ, మహబూబ్, బండారి నాగేశ్వరరావు, నాయకులు పడిదల నవీన్ కుమార్, రాకూరి బాబురావు, బొల్లెద్దుల ప్రభాకర్, పోతునూరి మాధవరావు, బండి రాము, బండి రాజయ్య, శ్రీను, భానోత్ రవి నాయక్, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, గిన్నారపు రవి పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు ఘనంగా కల్యాణం



**భద్రాచలం కల్చరల్ , మార్చి 26, ప్రజాజ్యోతి:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధ న, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజ లు నిర్వహించారు నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# రోడ్డు ఆక్రమణ పై అఖిలపక్ష తీర్మానం

**ఆళ్ళపల,మార్చి26.ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని టిఆర్ఎస్ సీపీఐ, సిపిఐ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో ఆక్రమణకు గురైన పిఆర్ సిసి రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపేందుకు పలువురు నాయకులు తీర్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సెంటర్లోనే రోడ్డు విస్తరణలో భాగంగా ఇరువైపులా ఉన్న వ్యక్తుల ఆక్రమణల షెడ్లను షాపులను తొలగించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. మండల గ్రామ పెద్దల నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని సూచించారు. కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా తన ఉనికిని చాటుకునేందుకు వ్యక్తిగత దూషణలకు దిగుతూ మండల ప్రజలందరినీ వారి మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించడం మంచిది కాదని హితవు పలికారు. పట్టా భూములైన ఆక్రమణలకు గురైన స్థలాలను ఇరువురు వ్యక్తులు తొలగించి మండల ప్రజలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రేసు ఎల్లయ్య మలిపెద్ది లాజర్. రేసు సురేందర్ కసనబోయిన నరేష్. సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు బట్టు సురేష్ పూణెం రంగన్న. మేస్ గోపాల్. బుద్ధి సుభద్ర.బొజ్జయ్య.కాంగ్రెస్ నాయకులు గౌరబోయిన సుబ్బారావు. గుంతోజు సదానంద చారి.సిరినోముల శ్రీను బిఆర్ఎస్ పార్టీ నాయకులు. గోగ్గేల రామయ్య. సయ్యద్ అరీఫ్.ఎండి ఆదం.అఖిలపక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

